


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఫిబ్రవరి 9, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# ఢిల్లీ కోట చిక్కింది!

## 27 ఏళ్ల తర్వాత హస్తినలో బీజేపీకి అధికారం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌పై ఘనవిజయం



- ఓటమి పాలైన కేజ్రీవాల్, సిసోడియా
- కనాకష్టంగా గట్టెక్కిన సీఎం అతిషి
- ముగ్గురు మినహా మంత్రులందరికీ ఓటమే
- వరుసగా మూడోసారి సున్నా చుట్టిన కాంగ్రెస్
- అయినా ఆప్ కొంపముంచిన హస్తం పార్టీ
- 14 చోట్ల బీజేపీ మెజారిటీ కంటే ఎక్కువ ఓట్లు
- ఆప్ ఓడింది కూడా సరిగ్గా 14 సీట్ల తేడాతోనే



## స్వయంకృతాపరాధమే..

- అవినీతి కేసులతో అప్రతిష్ట పాలైన ఆప్
- కేజ్రీవాల్‌తోపాటు సీనియర్ నేతల అరెస్టుతో ఆప్ పట్ల జనంలో తీవ్ర వ్యతిరేకత
- సంక్షేమ పథకాలు అమలు చేసినా మౌలిక సదుపాయాలపై నిర్లక్ష్యం

న్యూఢిల్లీ: 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత హస్తిన అసెంబ్లీపై కాషాయ జెండా ఎగిరింది. దేశ రాజధానిలో పదేళ్లుగా కంట్లో నలుసుగా, కొరకరాని కొయ్యగా మారిన ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీ ఎట్టకేలకు చిత్తు చేసింది. ఆ పార్టీ చేతిలో రెండు వరుస పరాభవాల అనంతరం ముచ్చటగా మూడో ప్రయత్నంలో ఘనవిజయం సాధించింది. సరిగ్గా పోలింగ్‌కు ముందు మోదీ సర్కారు గురిచూసి సంధించిన ఆదాయపన్ను మినహాయింపు పరిమితి పెంపు అస్త్రం బీజేపీ పాలిట రామబాణంలా పని చేసింది. కేజ్రీవాల్‌పై అవినీతి మరకలు, పదేళ్ల పాలన నేపథ్యంలో ఆప్‌పై ప్రభుత్వ వ్యతిరేకత అందుకు తోడయ్యాయి. దాంతో శనివారం వెల్లడైన ఫలితాల్లో బీజేపీ ఏకంగా మూడింట రెండొంతుల మెజారిటీ సాధించింది. 70 అసెంబ్లీ స్థానాలకు గాను 48 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా ఆప్ 22 సీట్లకు పరిమితమైంది. మెజారిటీ మార్కుకు 14 స్థానాల దూరంలో నిలిచి

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ నేతలు కనిపిస్తే.. జనం కొట్టేలా ఉన్నారు: కేటీఆర్

హైదరాబాద్: "రాష్ట్రం నలుమూలలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్తే జనం కొట్టేలా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా పోలీసు సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ కాకుండా మరొకరు ఆ స్థానంలో ఉంటే ఈ పాటికి ఆత్మహత్య చేసుకునే వారు.."అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో శనివారం వేర్వేరుగా జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్,వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఏడాది లోపే కాంగ్రెస్ దగాకోరు విధానాలను తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారని.. రేవంత్‌రెడ్డి పుణ్యాన మరో 15 ఏళ్ల వరకు తెలంగాణలో ఓట్లు అడిగే పరిస్థితిలో కాంగ్రెస్ ఉండదని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వంలోని మంత్రులు అందిన కాడికి దోచుకుంటూనే ఉన్నారని ఆరోపించారు.

### రేవంత్ ఐరన్ లెగ్ సీఎం..

"ఐరన్ లెగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ప్రచారానికి వెళ్లి కాంగ్రెస్‌కు గుండు సున్నా తీసుకువచ్చారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంతో కాంగ్రెస్ పతనాన్ని ప్రారంభించి ఢిల్లీలో ముగించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలో బీజేపీ, ప్రధాని మోదీకి అతిపెద్ద కార్యకర్తలా పనిచేస్తున్నారు. రాష్ట్రం నుంచి బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎనిమిది మంది చొప్పున గెలిచినా బడ్జెట్‌లో

(మిగతా 2వ పేజీలో)

## హైదరాబాద్‌లోని కొత్త ఫ్లైఓవర్లపై లోతుగా అధ్యయనం చేయాలి: సీఎం రేవంత్




- పలు ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష
- మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేయాలన్న ముఖ్యమంత్రి
- రహదారుల విస్తరణపై పలు సూచనలు

## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి
- ఆప్ ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న కాషాయ దళం
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని వెల్లడి
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు





## లిక్కర్ వ్యవహారంతో ప్రమేయం ఉన్న కుటుంబాలు బాగుపడవు: చంద్రబాబు

- ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయభేరి
- చంద్రబాబు మీడియా సమావేశం
- లిక్కర్ డబ్బు పాపిష్టిది అని వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి మిత్రపక్షం బీజేపీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఢిల్లీ ప్రజలు బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారని వివరించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టం కట్టారని... ఇది దేశ ప్రజలందరి గెలుపు అని

(మిగతా 2వ పేజీలో)

# హస్తినాపురం బీజేపీ పరం- దేశ విచ్ఛిన్నకర శక్తులను ఢిల్లీ ప్రజలు తన్ని తరిమేశారు: తల్లోజు ఆచారి





కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికలలో బిజెపి పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా కల్వకుర్తి పట్టణం పాలమూరు చౌరస్తాలో బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతియ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సందర్భంగా ఆచారి మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో దేశవిచ్చిన శక్తులైన ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను ఢిల్లీ ప్రజలు పని తన్ని తరిమేశారు గత కొంతకాలంగా దేశ రాజధానిని పీడిస్తున్న రెండు పార్టీలను పక్కకు పెట్టి ఢిల్లీకి రక్షణగా నిలిచే బిజెపి పార్టీని గెలిపించారు తీవ్ర అవినీతిలో కుడుకపోయినా కేజ్రీవాల్ ని సైతం ఓడగొట్టారు, దేశ రాజధాని లోనే నివాసముండే సోనియాగాంధీ రాహుల్ గాంధీ మేనకా గాంధీ ముగ్గురు కూడా కనీసం మూడు సీట్లను గెలిపించుకోలేకపోయారు, ఢిల్లీ గాడిద గుడ్డు అని విమర్శించిన రేవంత్ రెడ్డికి ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డు చేతిలో పెట్టారు అని విమర్శించారు,అలాగే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి కష్టపడి గల్లిలో బిజెపి ఢిల్లీలో బిజెపి నినాదాన్ని నిజం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్వకుర్తి కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండల రామచందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, కల్వకుర్తి మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, బి జె వై ఎం మాయని రాజశేఖర్, సోషల్ మీడియా లక్ష్మీనరసింహ, శక్తి కేంద్రం ఇంచార్జీలు కుడుముల రాంరెడ్డి, కొల్లూరి శ్రీధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 10 న చలో ఇందిరాపార్కు ను జయప్రదం చేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8:- (వార్త మిర్రర్) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని దాని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10న ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా వివక్ష చూపిందని ఆరోపించారు. బడ్జెట్లో చర్చలకు రాయితీలు కల్పించి పేదల సంక్షేమంలో కోతులు పెట్టారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణనకు చట్టబద్ధత కల్పించే విధంగా అసెంబ్లీలో బిల్లు పెట్టాలన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ చేస్తామని చెప్పారని ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామస్తులను సమీకరించి ఉద్యమాలు చేయాలని కోరారు. పోటీ చేసే గ్రామాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జగదీశ్చంద్రలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం





కల్వకుర్తి కడ్తాల్ ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని సాలార్ పూర్ గ్రామంలో ఉమ్మడి సాయిలు, నార్లకుంట తండా, వంకరాయి తండాలలో ఇస్లావత్ కేస్లి, ఆంగోత్ అఖిల, శంకర్, సోమ్లా, బిచాని, దేవ్ సింగ్, భాస్కర్ కుటుంబాలను పరామర్శించారు. వాసుదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారం గ్రామంలో శుక్రవారం సాయంత్రం శివ మరణించడం జరిగింది. శివ కుటుంబ సభ్యులను పరామర్శించి శివ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చల్లపల్లి గ్రామపంచాయతీలో మంగళపల్లి యాదయ్య, ఏదుల పెంటయ్య, రేవల్లి సాలమ్మ, గనుగుమర్ల గ్రామంలో నేనావత్ రవి, కడ్తాల్ మండల కేంద్రంలో వరికుప్పలు బాలయ్య కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఇవాళ మండలంలో ఒక్కరోజే 15 కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 15 కుటుంబాలకు 75000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ సాయిలు మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్ పూజా దేవా నరేందర్ నాయక్ కృష్ణయ్య నాయకులు రామచందర్ బాబా జంగయ్య రమేష్ శ్రీను గోపాల్ రమేష్ భాస్కర్ రమేష్ రాజు మల్లేష్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి 167 నిర్మాణమే పూర్తి కాలేదు, టోల్గేట్ పెట్టి వసూలు అన్యాయం



మిర్యాలగూడ , ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్) కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి 167 నిర్మాణ పనులు పూర్తి కానే లేదు టోల్ గేట్ పెట్టడం అన్యాయమని ఈ ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో పలువురు డివైడర్లపై మొక్కలు పెంచాలని చెప్పిన పెడచెవిన పెట్టారు. ప్రస్తుతం నిర్మించిన డివైడర్ వల్ల ఎదురుగా వచ్చే వాహనాల హెడ్ లైట్ల వెలుతురు పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహన దారులు పేర్కొంటున్నారు. భద్రతా పరంగా నిర్మాణం జరిగినట్టు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా మిర్యాలగూడ పట్టణం గుండా రోడ్డు వెడల్పు చేసి నిర్మించే పనులు చేపట్టనే లేదు. అదేవిధంగా రోడ్డుకు ఇరు వైపుల డ్రైనేజీ పనులు, వంతెనల నిర్మాణం పూర్తి కానే లేదు. కొన్ని చోట్ల పాత వంతెన లే కొనసాగుతున్నాయి. ఫోర్ వేకు తగ్గట్టు వంతెనల నిర్మాణం చేయలేదు. మొత్తం మీద రోడ్డు పనులు పూర్తి చేసిన అనంతరం టోల్ గేట్ వసూలు చేస్తే బాగుండేదని ప్రజలు కోరుతున్నారు. టోల్ గేట్ పరిధిలోని 20 కిలోమీటర్ల దూరం వరకు ఉన్న గ్రామాల వాహనదారుల నుండి టోల్ వసూలు చేయవద్దని, ఉచితంగా రాకపోకలకు అనుమతివ్వాలని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, ఇంద్రకంటి సత్యనారాయణలు కోరారు. తొలుత ఉచితమని ఇప్పుడు చార్జీలు వసూలు చేయడం తగదని అన్నారు. టోల్ గేట్ లో ఉద్యోగావకాశాలు కల్పించాలని వారు కోరారు

# స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా చేయాలన్న గోపిడి శ్రీనివాస్

వార్త మిర్రర్ మల్లాపూర్ ఫిబ్రవరి 08 : మల్లాపూర్ మండలోని పలు గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ పర్యటించి రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా బిజెపి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, కార్యకర్తలను కలవడం జరిగింది.అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపీటీసీ మరియు సర్పంచ్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలనీ గ్రామాలలో ప్రతి ఇంట బిజెపి సంక్షేమ పథకాలను గడపగడపన వివరిస్తూ స్థానిక ఎన్నికల అభ్యర్థిని గెలిపించుకునే దిశగా పనిచేయాలని కోరడం జరిగింది. వారి వెంట ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# స్వయంకృతాపరాధమే..

**అవినీతి కేసులతో అప్రతిష్ట పాలైన ఆప్**

**కేజ్రీవాల్‌తోపాటు సీనియర్ నేతల అరెస్టుతో ఆప్ పట్ల జనంలో తీవ్ర వ్యతిరేకత**

**సంక్షేమ పథకాలు అమలు చేసినా మౌలిక సదుపాయాలపై నిర్లక్ష్యం**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) మట్టికరిచింది. హ్యాట్రిక్ కొట్టలేక చతికిలపడింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పరాజయం పాలయ్యారు. సీనియర్ నేతలకు సైతం ఓటమి తప్పలేదు. గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు రావడం, ముఖ్యమంత్రి ఆతిశీ నెగ్గడం కొంతలో కొంత ఊరట కలిగించిందనే చెప్పాలి. ఆప్ ఓటమికి దారితీసిన కారణాలు ఏమిటన్న దానిపై చర్చ మొదలైంది. ఆ పార్టీలోనూ అంతర్మథనం సాగుతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఢిల్లీలో సంక్షేమ పథకాలు గొప్పగా అమలు చేశామని చెప్పుకున్నప్పటికీ ఓటర్లు కనికరించలేదు. ఆప్ ఓటమికి స్వయం కృతాపరాధమే కారణమన్న వాదన వినిపిస్తోంది. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిన పార్టీ స్వయంగా అవినీతిలో కూరుకుపోవడం ప్రజల్లో వెగటు కలిగించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసు కేజ్రీవాల్ పార్టీ కొంపముంచినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కేసులో కేజ్రీవాల్‌జైలుకు వెళ్లినప్పటికీ జనంలో ఏమాత్రం సానుభూతి లభించలేదు.

**ఫలించిన బీజేపీ ప్రచారం**

మద్యం కుంభకోణం వ్యవహారంలో కేజ్రీవాల్‌తోపాటు ఆప్ సీనియర్ నేతలపై కేసులు నమోదయ్యాయి. కొందరు మంత్రి పదవులకు రాజీనామా చేయాల్సి వచ్చింది. మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్ జైలుకెళ్లారు. ఎంపీ సంజయ్ సింగ్ అరెస్టయ్యారు. ఆప్ నేతల్లో చాలామందిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తమ నాయకులపై కేసులన్నీ బీజేపీ కుట్రేనని ఆప్ పెద్దలు గగ్గోలు పెట్టినప్పటికీ జనం పట్టించుకోలేదు. ఇక కేజ్రీవాల్ నిర్మించుకున్న అద్దాల మేడ(శీష్ మహల్) దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశాన్ని విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లడంలో బీజేపీ విజయవంతమైంది. అద్దాల మేడ వ్యవహారం ఎన్నికల్లో కీలక ప్రచారాంశంగా మారిపోయింది. అవినీతి రహిత, స్వచ్ఛమైన పాలన అందిస్తానంటూ అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఆ మాట నిలబెట్టుకోలేకపోయారు. పైకి నిరాడంబరంగా కనిపించే కేజ్రీవాల్ భారీగా ఆస్తులు పోగేసుకొని విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని బీజేపీ నేతలు చేసిన ఆరోపణలు ప్రజలను ఆలోచింపజేశాయి. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఆప్ ప్రభుత్వం తరచుగా ఘర్షణకు దిగింది. పరిపాలనా సంబంధిత అంశాల్లో ఆయనను వ్యతిరేకించడం, కేంద్ర ప్రభుత్వాన్ని ధిక్కరిస్తున్నట్లు వ్యవహరించడం జనానికి నచ్చలేదు. పరిపాలనకు అడ్డంకులు సృష్టిస్తున్నారని లెఫ్టినెంట్ గవర్నర్‌పై, కేంద్రంపై నిందలు వేసినప్పటికీ ఓటర్లు విశ్వసించలేదు. ఆప్ అంటే ఆపద అని ప్రధాని మోదీ సహా



బీజేపీ అగ్రనేతలు ప్రచారం చేశారు. పచ్చి అవినీతి పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. బీజేపీ ప్రచారాన్ని ఆప్ నేతలు గట్టిగా తిప్పికొట్టలేకపోయారు. అద్దాల మేడపై ఏం సమాధానం చెప్పాలో వారికి తోచలేదు. ఢిల్లీ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని బీజేపీ నేతలు పదేపదే చెప్పడం ఓటర్లపై ప్రభావం చూపినట్లు కనిపిస్తోంది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే మేలు జరుగుతుందన్న అభిప్రాయం జనంలో నెలకొంది. బీజేపీకి ఒక్క అవకాశం ఇచ్చిచూద్దామన్న నిర్ణయానికి వారు వచ్చారు. ఢిల్లీ ఓటర్లకు ఆప్ పలు ఉచిత హామీల్చింది. అవి కూడా గట్టెక్కించలేదు. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పాటైన 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్, ఆప్ భాగస్వామ్య పక్షాలు. ఢిల్లీ ఎన్నికల్లో కలిసికట్టుగా పోటీ చేయాల్సిన ఈ రెండు పార్టీలు విడివిడిగా బరిలోకి దిగాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసిన కాంగ్రెస్, ఆప్ ఈ ఎన్నికల్లో పరస్పరం కత్తులు దూసుకున్నాయి. ఆప్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఆప్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. రెండు పార్టీలు మొత్తం 70 స్థానాల్లో తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. బీఎస్పీ, వామపక్షాలు, ఎంఐఎం, ఆజాద్ సమాజ్ పార్టీ, ఎన్సీపీ వంటివి తమకు బలం ఉన్న చోట పోటీ పడ్డాయి. ఫలితంగా బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోయాయి. చాలాచోట్ల ఆమ్ ఆద్మీ పార్టీకి రావాల్సిన ఓట్లను కాంగ్రెస్ కొల్లగొట్టినట్లు తెలు స్తోంది. ఇండియా కూటమి పార్టీలన్నీ కలిసికట్టుగా పోటీ చేస్తే ఫలితం మరోలా ఉండేదని విశ్లేషకులు అంటున్నారు. ఏదేమైనప్పటికీ ప్రతిపక్షాల అనైక్యత కారణంగా చివరకు బీజేపీ లబ్ధి పొందింది. ఆప్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్న విమర్శలు ఉన్నాయి. పదేళ్లు పాలనలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చలేదు. నగరంలో అస్తవ్యస్తమైన మారిన డ్రైనేజీ వ్యవస్థ, పెరిగిపోయిన కాలుష్యం, మురికికూపంగా మారిన యమునా నది, స్వచ్ఛమైన తాగునీరు, గాలి లభించకపోవడం ఓటర్లు మనసు మార్చేసింది. అంతేకాకుండా పదేళ్లుగా అధికారంలోకి

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం !

**నారాయణపూర్ బిజెపి**

**ఓబీసీ మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సిద్ధం కావడం అర్హనీయమని అన్నారు, నారాయణపూర్ మండల బిజెపి ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు, నారాయణపూర్ మండలంలో బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు సుర్వి వెంకటేష్ గౌడ్

## సగర (ఉప్పర) సోదరుల సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

**సగర యువజన సంఘం నాయకులు -కల్లెట్ల నర్సింగ్ సాగర్**



కర్మన్ ఘట్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ నాగోల్ లోని “మన ఆలోచన” ప్రధాన కార్యాలయంలో జరుగు సగర (ఉప్పర) సోదరుల ముఖ్య సమావేశానికి సగరులు హాజరై విజయ వంతం చేయాలని తెలిపారు. మన సగర సామా జిక, రాజకీయ ,ఆర్థిక సంస్కృతిక విషయాలలో అవగాహన కల్పిస్తూ సామాజిక న్యాయ సాధన దిశగా తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి ,బీసీల రాజ్యాధికారం సాధించడానికి మన సగరులు ఏం చేయొచ్చు ఎలా మన కులాల మధ్య సమరసత సాధించవచ్చు మన కుల ఆత్మగౌరవాన్ని ఎలా పెంపొందించవచ్చు “మన ఆలోచన” ప్రయత్నం చేస్తుంది కావున సగరులు సమ్మేళన కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని సగర సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలిపారు

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం

### తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 08 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై రెడ్డి సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి.బస్టాండు ఆవరణలో మెయిన్ రోడ్డుపై తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో శాంతియుత వాతావరణంలో తరాల నుండి అన్ని వర్గాలతో సంబంధాలు కలిగిన రెడ్డి వర్గాలను తీన్మార్ మల్లన్న దూషించడం దారుణమని అన్నారు. గ్రామాల్లో వరుసలతో పెట్టి పిలుచుకునే సంప్రదాయ రెడ్డి లకు ఉంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రెడ్డిలు తెలంగాణ వాసులు కాదని అన్న మాటలపై రెడ్డి సంఘం నాయకులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. అనేక సామాజిక ఉద్యమాలకు రెడ్డిల నాయకత్వం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అన్ని వర్గాలతో కలిసి నాటి నిజం పై పోరాడిన చరిత్ర రెడ్డి సామాజిక వర్గ నాయకులకు ఉందని అన్నారు. సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి.పోలీసులు కూడా తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధిగా ఆదర్శంగా ఉండాల్సిన తీన్మార్ మల్లన్న ప్రజా ప్రతినిధి వ్యవస్థకే మచ్చ తెచ్చిన వ్యక్తి అని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలతో గెలిచిన తీన్మార్ మల్లన్న తక్షణమే ఎమ్మెల్సీ ప్రజలకు రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాల్సిన డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోకపోతే తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్ రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, యానాల రాజశేఖర్ రెడ్డి, పిసాటి రవికాంత్ రెడ్డి, బోరెం వెంకట్ రెడ్డి, సురకంటి శంకు రెడ్డి, సుర్కంటి వెంకట్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి,ఒక్క విక్రం రెడ్డి, ఆర్జాల అంజిరెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్ రెడ్డి, సుర్కంటి భగవంతు రెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి, సాయి రెడ్డి బుచ్చిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి, సుర్కంటి శ్రీధర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, నారెడ్డి రాజారెడ్డి, భీమిడి బాల్రెడ్డి, కొంతం సీతారాం రెడ్డి, రమణారెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, ఎడ్ల నవీన్ రెడ్డి, చిమ్ముల కృష్ణారెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మైతాపూర్ లో పోలింగ్ కేంద్రాలు పెంచాలని ఎంపిడివో కు వినతి



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 8:జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాల పెంపు గురించి రాబోయ్ స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని తమరికి మనవి చేయునది ఏమనగా ఎంపీటీసీ /జడ్పీటీసీ ఎన్నికల కొరకు మైతాపూర్ గ్రామంలో ఉన్న మొత్తం ఓట్లు 2884. కేవలం మూడు బూత్రలోనే ఈ ఓట్లు అన్ని వేయాలంటే ఓటర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయానికి ఎండలు కుండా భాగా ఎక్కువ అయ్యే అమాశం ఉంది. కావున ఒక్కొక్క పోలింగ్ బూతు సుమారు 600 ఓట్లు ఉండే విధంగా. 5 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసి ఓటర్లకు ఇబ్బందిది లేకుండా చంచడగలరని మైతపూర్ గ్రామ ప్రజలందరి పక్షాన తమరిని కోరుతున్నాను అని కాంగ్రెస్ నాయకులు తలారి రాజేష్ ఎంపీడివో ఇచ్చిన వినతి పత్రం లో కోరారు.



# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా మళ్ళీ బాధ్యతలు స్వీకరించిన చింతల దామోదర్‌రెడ్డి

### న్యాయం గెలిచింది....
### కోర్టులో న్యాయానికి గౌరవం దక్కింది....






వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 08: రాజకీయ ప్రేరేపిత ఉద్దేశంతో గత కొన్ని నెలల నుండి చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మీద నిరాదారణ ఆరోపణలు చేస్తూ,అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులతో దామోదర్ రెడ్డి సస్పెండ్ చేయిస్తూ పార్టీ మారాలని రాజకీయ క్రీడకు అధికార పార్టీ నాయకులు ప్రేరేపించడం జరిగింది.కానీ ఎక్కడ కూడా ప్రలోభాలకు తలొగ్గకుండా,బెదిరింపులకు లొంగిపోకుండా న్యాయాన్ని నమ్ముకొని నేడు మళ్ళీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డిబాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ విండోలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా గత నాలుగు సంవత్సరాల నుండి రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డామని పేర్కొన్నారు.అదేవిధంగా కొంతమంది అధికార పార్టీకి చెందిన నేతలు పార్టీ మారాలని లేకపోతే రాజకీయంగా ఇబ్బందుల గురి చేస్తామని హెచ్చరించారని తెలియజేశారు.రైతుల సంక్షేమం కొరకు నిస్వార్థంగా సేవ చేసిన మేము నేడు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోబడి సస్పెండ్ చేశారంటూ పేర్కొన్నారు.న్యాయము మావైపు ఉంది కాబట్టి మళ్ళీ నేడు గెలిచి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని చెప్పారు.ఇకముందు కూడా అధికార పార్టీ నేతలు హుందాగా వ్యవహరించాలని తెలిపారు. ఇలాంటి నిస్సిగ్గు చర్యలకు దూరంగా ఉండాలని వారు సూచించారు.కచ్చితంగా రైతుల సంక్షేమం కోసం సింగిల్ విండో అభివృద్ధి కోసం పనిచేస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని రెండవ స్థానంలో సింగల్ విండో ను నిలబెట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, దొడ్డి శ్రీశైలం,పబ్బతి వెంకటయ్య, గుండెబోయిన రూపమ్మ,మల్లయ్య, దొడి బాలరాజు, ఆల్మసిపేట కిష్టయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, చిన్నం బాలరాజు, సుర్కంటి రాంరెడ్డి, తొర్పునూరి మల్లేష్ గౌడ్, తూర్పునూరి వెంకటేష్ గౌడ్,మెట్టు మహేశ్వర్ రెడ్డి, సమ్మిరెడ్డి జనర్ధనరెడ్డి,ఉదరి నరేష్, ఉదరి రాకేష్,తూర్పింటి యాదయ్య,మహేష్, వెంకటేష్,బాతరాజు యాదయ్య,బాతరజు లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది సమయపాలన పాటించాలి

మిర్యాలగూడ ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్) ప్రభుత్వం నిర్దేశించిన వైద్యారోగ్య శాఖ పనులు సక్రమంగా నిర్వహించాలని మిర్యాలగూడ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.గీతావాణి కోరారు. శనివారం స్థానిక వైద్యారోగ్య శాఖ డివిజన్ కార్యాలయంలో జరిగిన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పిహెచ్సి లలో కాన్పులు చేయాలని కోరారు. సమయ పాలన పాటించాలని వంద శాతం హాజరు కావాలని కోరారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు 100% ఫలితాలు వచ్చే విధంగా పని చేయాలని సూచించారు.



# ప్రజా పాలన, గ్రామ సభల్లో వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తుల డాటా ఎంట్రీ ముమ్మరం

మిర్యాలగూడ ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్) ప్రజాపాలన, గ్రామసభల్లో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ చేయాలని ఆదేశాలు రావడంతో ఎంట్రీ పనులు ముమ్మరంగా చేపట్టారు. మిర్యాలగూడ మండలం, పట్టణంలో జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించిన గ్రామసభల్లో నూతన, ఉన్న కార్డులలో నూతన కుటుంబ సభ్యులను చేర్చాలని వచ్చిన దరఖాస్తులను ఎంట్రీ చేసి పౌరసరఫరాలు శాఖాధికారులకు పంపిస్తున్నట్టు మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు శనివారం తెలిపారు. మిర్యాలగూడ మండలంలో 3,255 దరఖాస్తులు, మున్సిపాలిటీలో10,584 దరఖాస్తులు వచ్చాయని వాటన్నింటినీ ఈ నెల 11లోగా ఎంట్రీ చేసి పంపాలని ఆదేశించడంతో యుద్ధ ప్రాతిపదిక మీద కంప్యూటర్లలో ఎంట్రీ చేయిస్తున్నారని తెలిపారు.

# వజీరాబాద్ మేజర్‌లో మైనర్ కాలువలు ఎక్కువ, చివరి భూములకు నీళ్లు అందటం లేదు

### వారాబంధిని నిలిపివేయాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్) సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులోని వజీరాబాద్ మేజర్ ద్వారా విడుదల చేసిన నీరు వారబంధీ వారీగా నిలిపివేయడం మూలాన కాల్వ చివరిలో ఉన్న గ్రామాల పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నీటిపారుదల శాఖ అధికారులతో కలసి వజీరాబాద్ మేజర్ కాలువ పూర్తిగా పరిశీలించారు.వారబంధి కారణంగా మైనర్ కాలువలు అధికంగా ఉండటం మూలాన నీరు చివరి వరకు అందడం లేదన్నారు. వారబందిని నిలిపివేయాలని ఉన్నత అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే కాలువల్లో పేరుకు పోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని వాటి ద్వారా నీటి ప్రవాహం వేగం తగ్గటం మూలాన కూడా చివరి వరకు అందడం లేదన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి ప్రతీ ఒక్క రైతుకి నీరు అందేలా ప్రతీ ఎకరాకు నీరు వచ్చేలా నీటిని విడుదల చేయిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఆనందంతో కృతజ్ఞతలు ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# రాయికల్ లో బీజేపీ శ్రేణుల విజయోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 8:భారతదేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద స్వీట్లను పంచి వేడుకలు నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద బాణాసంచా పేల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి తాజా మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు తోగిటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు కునారపు భూమేష్, కడార్ల శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షుడు బన్న సంజీవ్, కార్యదర్శి సామల్ల సతీష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ , కురుమ ప్రేమ్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నరేందర్, కంటే భూమేష్, దాసరి రాజు, రవి, కిరణ్, నాగరాజు, ఐటీ సెల్ కన్వీనర్ కిషోర్, చందా రమేష్, అల్లే నరసయ్య, తోకల శంకర్, కల్లెడ హరీష్, రాస మల్ల రాజు, ఆర్మూరు నరేందర్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ వెంకటాద్రి, గంట సుధాకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భాజపా విజయోత్సవ సంబరాలు



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :8.. భారతదేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడంతో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు చీపురుకట్టతో ఊడ్చిపడేసారని హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధికి దేశ ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రజలు తిప్పి కొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గణ విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, ఏనుగు రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, రామోజీ శ్రీశైలం చారి,గౌర శ్రీనివాస్, గూడపు ఇంద్రసేన, చిత్రం శ్రీనివాస్, శివరాం రెడ్డి, రాంబాబు, జగదీశ్వర్ రాజు, కుంటి భాస్కర్, అంకం గారి శ్రీనివాస్ గౌడ్, లాలా సందీప్, నివేదిత, మహేందర్, బాలమణి, పద్మ, అర్చన, మీనాక్షి, సైదులు, లక్ష్మణ్, అరవింద్, ప్రవీణ్ గౌడ్, శ్రీశైలం యాదవ్, సతీష్ నంద, రవితేజ, మధు తేజ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# గల్లీనుండి ఢిల్లీదాకా ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీదే గెలుపు: బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 8:( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీకి పట్టం కడుతున్నారనడానికి ఇవ్వాళ వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలల ఫలితాలే సాక్ష్యమని అన్నారు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి కేవలం 5% ఓట్లు వేసి ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెలవకుండా ఢిల్లీ ప్రజలు గుండు సున్నా ఇచ్చి చిత్తుగా ఓడించారని అన్నారు తెలంగాణలో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా విఫలమయిందని,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు తెలంగాణ ప్రజలు మోసపోయారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సంస్థాన్ నారాయణపురం మండలంలో భారతీయ జనతా పార్టీ జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేయడానికి సిద్దంగా ఉన్నారని, ఆ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతామని అన్నారు తధనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించినందుకు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునగోని దేవేందర్ యాదవ్, ఒబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహా గౌడ్,జిల్లా నాయకులు వంగరి రఘు,దాసోజు



వెంకటాచారి,నందగిరి జగత్ కుమార్,తంగెల్ల సత్తయ్య,జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,గొల్లూరి యాదగిరి సాగర్,ఆత్కూరి రాములు,సుర్వి వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,నర్రి నర్సింహా,బూస శీను, గూడూరు మంజునాథ్ రెడ్డి,గుండె మల్లేష్ యాదవ్,చక్రి గౌడ్, నవీన్, శివ, శ్రవణ్, ప్రసాద్ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## దర్గా వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్ ప్రతినిధి వార్త మిర్రర్ :ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి జీడిపల్లి గ్రామంలో ప్రసిద్ధ జాతరకు హాజరై దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో రమ్య హాస్పిటల్ యాజమాన్యం చే నిర్వహించే రోడ్ సేఫ్టీ బ్రోచర్ ను ఆవిష్కరించారు. తదుపరి 15 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందిచారు. కార్యక్రమంలో వివిధ మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పలువురు మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 75000 ఆర్థిక సాయం





ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ :కడ్తాల్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని సాలార్ పూర్ గ్రామంలో ఉమ్మడి సాయిలు, నార్లకుంట తండా, వంకరాయి తండాలలో ఇస్లావత్ కేస్లి, ఆంగోత్ అఖిల, శంకర్, సోమ్లా, బిచాని, దేవ్ సింగ్, భాస్కర్ కుటుంబాలను పరామర్శించారు. వాసుదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారం గ్రామాలో శుక్రవారం సాయంత్రం శివ మరణించడం జరిగింది. శివ కుటుంబ సభ్యులను పరామర్శించి శివ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చల్లపల్లి గ్రామపంచాయతీలో మంగళపల్లి యాదయ్య, ఏదుల పెంటయ్య, రేవల్లి సాలమ్మ, గనుగుమర్ల గ్రామంలో నేనావత్ రవి, కడ్తాల్ మండల కేంద్రంలో వరికుప్పలు బాలయ్య కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఇవాళ మండలంలో ఒక్కరోజే 15 కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 15 కుటుంబాలకు 75000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ సాయిలు మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్ పూజా దేవా నరేందర్ నాయక్ కృష్ణయ్య నాయకులు రామచందర్ బాబా జంగయ్య రమేష్ శ్రీను గోపాల్ రమేష్ భాస్కర్ రమేష్ రాజు మల్లేష్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి చదువుతోపాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలి:చింతపల్లి మండల విద్యాధికారి అంజయ్య

చింతపల్లి ఫిబ్రవరి 08 వార్త మిర్రర్ : చింతపల్లి మండల మండలంలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు 10వ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి అంజయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సత్ప్రవర్తన కలిగి ఏకాగ్రతతో కష్టపడి చదవాలని ఆయన విద్యార్థులకు సూచించారు పిఆర్ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థుల కోసం లాస్ట్ మినిట్ ఇలాంటి రివిజన్ బుక్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థుల అభివృద్ధి కోసం ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ఇలాంటి ఆలోచన చేయడం అభినందనీయమని వారు అన్నారు భవిష్యత్తులో ఫౌండేషన్ మరింత అభివృద్ధి చెంది విద్యతోపాటు విద్యార్థుల సామాజిక మార్పు పైన అనేక కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వింజమూరులో విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ విద్యార్థులు రివిజన్ చేసి మంచి మార్కులు సాధించి గమ్యం వైపు ప్రయాణించాలని అన్నారు విద్యకు పేదరిక తేడా లేదని నైపుణ్యం ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సులువుగా సాధించవచ్చు అని దానికోసం విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే ఇష్టంగా చదివి చరిత్రను చదివే వారిలా కాకుండా చరిత్రను సృష్టించే వారిలాగా తయారు కావాలని అన్నారు విద్యార్థులు కలలు కనాలి వాటిని సహకారం చేసుకున్న దిశగా పయనించాలని దానికోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రారంభమైన ఫౌండేషన్ 500 పుస్తకాలతో




ప్రారంభమై నేడు 3000 పైచిలుకు మెటీరియల్ తో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని పంపిణీ చేయడం జరుగుతుందని భవిష్యత్తులో విద్యార్థులు ఇచ్చే ఫలితాలను బట్టి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామంది మేధావులు ఉద్యోగస్తులు ప్రోత్సానందిస్తున్నందుకు వారికి సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మండల విద్యాధికారి అంజయ్య పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి వెంకటేశ్వర్లు వాణి శ్రీలత వింజమూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఎం డి మొహమ్మద్దీన్ లక్ష్మీకుమారి ఫౌండేషన్ నెంబర్ ఆరికంటి మురళి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీశ్రీశ్రీ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

### స్వామివారిని దర్శించుకున్న సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు

అమంగల్ ప్రతినిధి వార్త మిర్రర్ : కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ ధర్మకర్త లు గూడ యాదగిరి నరసింహ శాస్త్రి, శ్రీనివాస మూర్తి, వేద పండితులచే అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా మాజీ సర్పంచ్,మాజీ ఎంపీపీ సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజ్బూర్ రహేమాన్ నాయకులు విష్ణువర్ధన్ యాదవ్,నరేందర్ గౌడ్,కటికల యాదయ్య,రాజు గుప్తా,మోహన్ రెడ్డి,సంపత్,శ్రీశైలం,శేఖర్ యాదవ్,ప్రహ్లాద్ గౌడ్,ఆంజనేయులు,లింగం,యుగేందర్ గౌడ్ భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు...!!

# అధికారులకు త్వరితగతిన పిఆర్పి చెల్లించాలి: సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్





మందమర్రి ఫిబ్రవరి 8 వార్త మిర్రర్ ప్రతినిధి:బొగ్గు గనుల్లో పని చేస్తున్న అధికారులందరికీ జీతంలో భాగమైన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పి) 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వెంటనే చెల్లించాలని సి ఎం ఓ ఏ ఐ ఏరియా అధ్యక్షులు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఏరియాలనీ జీఎం కార్యాలయంలో జరిగిన సీఎం ఓఏఐ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోలిండియాలో జూన్,2024లో చెల్లించబడినప్పటికీ, సింగరేణిలో ఇప్పటివరకు చెల్లించక పోవడంతో అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, త్వరగా సింగరేణిలో పనిచేసే అధికారులకు పిఆర్పి చెల్లింపునకు ఏర్పాటు చేయాలని కోరారు.నవంబర్ 25, 2024న అధికారుల సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. అదేవిధంగా సింగరేణి భవిష్యత్తు, పురోభివృద్ధికి ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్యసాధనకు నిర్దేశకత్వం చేసే అతి ముఖ్యమైన ఫంక్షనల్ డైరెక్టర్ల విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి స్థితి తొలిగేలా న్యాయమైన నిర్ణయం తీసుకొని, సింగరేణి పురోభివృద్ధికి, సంస్థ పట్ల నిబద్ధతతో, నిజాయితీగా పని చేయు అధికారులకు భరోసా ఇస్తూ, లక్ష్యసాధన దిశగా పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా నిర్ణయం తీసుకోవా లని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా జీఎం దేవేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి నాగవర్ధన్, జాయింట్ కార్యదర్శులు నరేష్, కె రవి, జాయింట్ కోశాధికారి ఎం సంతోష్, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



## డిండి లో మిషన్ పరివర్తన కబడ్డీ పోటీలను ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ మౌనిక

డిండి ఫిబ్రవరి 08 వార్త మిర్రర్ :నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలను అడిషనల్ ఎస్పీ మౌనిక ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు ఆటలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి చెరుకుపల్లి, ద్వితీయ బహుమతి డిండి, తృతీయ బహుమతి నగర దుబ్బ తండా సాధించాయని, నగదుతో పాటుగా షీల్డ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సీఐ సురేష్, ఎస్సై రాజు, ఎంఈఓ గోప్యా నాయక్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, చైతన్య యువజన సంఘం సభ్యులు, నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి అవినీతేమిటో బయటపెట్టు

**ఎల్బీనగర్ రింగురోడ్డులో బహిరంగ చర్చకు సిద్ధం.. ప్రభుత్వ భూములు, చెరువుల కబ్జాలు, అక్రమ వసూళ్లు పై ఆధారాలుంటే తీసుకురా**

**నిజామాబాద్ జిల్లా ప్రజలు చీదరించుకుంటే ఎల్బీనగర్ కు వచ్చిన మధు యాష్కి గౌడ్**

**పోలీస్ అధికారుల బదిలీల్లో లక్షల్లో డబ్బులు తీసుకున్న మాట వాస్తవం కాదా....?**

**మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హెచ్చరించిన వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి**

ఎల్బీనగర్, 8 ఫిబ్రవరి : ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పై మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ చేసిన ఆరోపణలపై ఎల్బీనగర్ రింగ్ రోడ్ లో బహిరంగ చర్చకు తాము సిద్ధమని, దమ్ముంటే ప్రభుత్వ భూములు, చెరువుల కబ్జాలు, అక్రమ వసూళ్లపై ఆధారాలుంటే తీసుకు రావాలని మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ కు వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చింతల రవి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిపై మధుయాష్కి గౌడ్ శుక్రవారం వనస్థలిపురంలో విలేకరులతో మాట్లాడుతూ చేసినటు వంటి అసత్య ఆరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. అనునిత్యం ఎల్బీనగర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యేపై ఆరు నెలలకు మూడు నెలలకు రెండు మూడు రోజులు నియోజకవర్గంలో ఉండే మధుయాష్కి గౌడ్ ప్రజాభివృద్ధి సంక్షేమ అంటూ కొత్త రాగం ఎత్తు కోవడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. నియోజక వర్గంలోనే కాకుండా ఎక్కడైనా ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి హుడా చైర్మన్ గా ఉన్న కాలం నుండి నేటికీ దాదాపు 15 ఏళ్లకు పైగా ఎక్కడైనా ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, పార్కు స్థలాలు, కబ్జాలు చేసిన, ఎమ్మెల్యే అనుచరులు ఎక్కడైనా సరే డబ్బులు వసూలు చేసిన వాటికి సంబంధించిన ఆధారాలు ఉంటే దమ్ముంటే ప్రజలు ముందు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు రాజకీయ మనుగడ లేక పోవడంతోనే మతి భ్రమించి మధు యాష్కీగౌడ్ ఎమ్మెల్యేపై ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని విస్మయం వ్యక్తం చేశారు. అసలు నిజామాబాద్ ఎంపీగా ఉన్నటు వంటి మధుయాష్కిగౌడ్ అక్కడ ఏడు నియోజకవర్గాల ప్రజలు తిరస్కరించారన్న విషయం మర్చిపోవదని చింతల్ రవి గుర్తు చేశారు. మధుయాష్కిగౌడ్ పోలీస్ అధికారుల బదిలీల్లో లక్షల్లో లంచాలు (డబ్బులు) తీసుకున్న మాట



వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినటు వంటి మదియాష్కి కు నియోజకవర్గం ప్రజలు మూడో స్థానం ఇచ్చారన్న విషయం మర్చిపోవద్దని, ఆయన రాజకీయ చరిష్మా ఏమిటో ఎన్నికల్లో తెలిసి పోయిందని, ఇక ముందు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే రాబోవు రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని చింతల రవికుమార్ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జి. ఆనంద్ రాజ్ పాల్గొన్నారు

